నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

ఆదివారం 19 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 19, 2023
JOGULAMBA GADWALA
పేజీలు : 12
PAGES



అలంపూర్ నియోజకవర్గంలోని శాంతినగర్‌లో సిద్ధమవుతున్న సభావేదిక

- అలంపూర్ సభ : మధ్యాహ్నం ఒంటిగంట
- కొల్లాపూర్ సభ : మధ్యాహ్నం 2 గంటలు
- నాగర్‌కర్నూల్ సభ : సాయంత్రం 4 గంటలు
- కల్వకుర్తి సభ : సాయంత్రం 5

# అధినేత ఆగమనం

## నేడు గద్వాల, కందనూలు జిల్లాల్లో జననేత పర్యటన



- అలంపూర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో ప్రజా ఆశీర్వాద సభలకు సన్నాహాలు
- పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు
- పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యేలు, అభ్యర్థులు
- పెద్ద ఎత్తున జనసమీకరణకు నేతల స్కెచ్
- గులాబీమయంగా సభా ప్రాంగణాలు
- బీఆర్ఎస్ సభలతో విపక్షాలకు వణుకు

వివరాలు 6లో..

జననేత రాక కోసం జగమంతా ఎదురుచూస్తున్నది. ఆదివారం జోగుళాంబ గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో గులాబీ బాస్ పర్యటించనున్నారు. అలంపూర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో జరిగే ప్రజా ఆశీర్వాద సభలకు సీఎం కేసీఆర్ వస్తున్నారు. నాలుగు నియోజకవర్గాల్లో మీటింగ్‌లను గ్రాండ్ సక్సెస్ చేసే పనిలో గులాబీ పార్టీ శ్రేణులు నిమగ్నమయ్యాయి. సభల ఏర్పాట్లను ఆయా ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ అభ్యర్థులు పర్యవేక్షిస్తున్నారు. పెద్ద ఎత్తున సమీకరణ చేపట్టి అట్టహాసంగా నిర్వహించేందుకు నేతలు స్కెచ్ వేశారు. ఇప్పటికే సభా ప్రాంగణాలు గులాబీమయంగా మారాయి. భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, రహదారులను జెండాలు ముంచెత్తాయి. భారీ సంఖ్యలో తరలివచ్చే జనం కోసం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అధినేత ఆగమనంతో నాయకులు, కార్యకర్తల్లో జోష్ నెలకొనగా.. విపక్షాలకు మాత్రం వణుకుపుడుతున్నది.

- మహబూబ్‌నగర్, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)


ఆత్మకూరు నుంచి ఆభరణాలను ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు

# ఉత్సవ శోభితం.. అలంకారోత్సవం

- అలంకార ప్రియుడిగా కురుమూర్తిరాయుడు
- అంబరాన్నంటిన స్వర్ణాభరణాల ఊరేగింపు
- గోవింద నామస్మరణతో మార్మోగిన ఆత్మకూరు
- ఆభరణాల ధగధగతో పులకించిన కాంచనగుహ
- కనులపండువగా కురుమూర్తి బ్రహ్మోత్సవాలు
- పూజలు చేసిన ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

వివరాలు 8లో..

అలంకార ప్రియుడిగా కురుమూర్తి రాయుడు భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో రెండో అతిపెద్ద ఘట్టం స్వర్ణాభరణాల ఊరేగింపు అంబరాన్నంటింది. అమరచింత నుంచి పట్టువస్త్రాలను పద్మశాలీలు తీసుకురాగా.. ఆత్మకూరు ఎస్బీఐలో భద్రపర్చిన ఆభరణాలను బయటకు తీసి ఎమ్మెల్యే చిట్టెం దంపతులు, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డితోపాటు పలువురు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆనవాయితీ ప్రకారం గాడి వంశస్తుడైన లక్ష్మీనారాయణ పెట్టెను తలపై పెట్టుకొని ఊరేగింపుగా కురుమతి ఆలయానికి చేరుకున్నారు. సంప్రదాయ వాయిద్యాలైన కుర్వడోళ్లు, భాజా భజంత్రీలు, మేళతాళాల మోతలు ఓ వైపు.. మరోవైపు శివసత్తుల పూనకాలు, డీజే సౌండ్ హోరు, పటాకుల మోతతో ఆద్యంతం అట్టహాసంగా సాగింది. భక్తులు దారి పొడవునా ఆభరణాలను తాకి తన్మయత్వం చెందారు. ఆలయంలోని కురుమూర్తి రాయుడిని అలంకరించగా.. కాంచనగుహ పులకించింది. స్వామికి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పూజలు చేశారు. ఆదివారం ప్రధాన ఘట్టమైన ఉద్దాలోత్సవం జరగనుండగా.. భక్తులు లక్షల్లో తరలిరానున్నారు.

- ఆత్మకూరు/దేవరకద్ర రూరల్ (సీసీకుంట)/అమరచింత, నవంబర్ 18


ఆభరణాల వెలుగుల్లో కాంతులీనుతున్న కురుమూర్తి రాయుడు


గట్టు మండలంలోని ఆరగిద్దలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

# కాంగ్రెస్ మ్యానిఫెస్టో బూటకం

- వాళ్ల గ్యారెంటీలను ప్రజలు నమ్మరు
- ప్రతిపక్షాలను ఎవరూ విశ్వసించరు
- మరోసారి ఆశీర్వదించండి
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- అందుబాటులో ఉండే వారిని ఆదరించాలి: ఎమ్మెల్యే బండ్ల సతీమణి జ్యోతి

12

# గులాబీమయంగా..

- నేటి సీఎం సభకు భారీగా ఏర్పాట్లు
- సభాస్థలాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు
- పటిష్టంగా పోలీస్ బందోబస్తు
- జనసమీకరణలో పార్టీశ్రేణులు

వివరాలు 12లో..


శాంతినగర్‌లో సభావేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు, వడ్డేపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణ